# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది..

... విజయ్ కుమార్

కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ సెల్ అధ్యక్షులు గా ఆకారం శ్రీను నియామకం.

కొండపాక లోని తన నివాసంలో శ్రీను కు నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అని, కొద్దిగ ఓపికతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. ఈరోజు కొండపాక లోని విజయ్ కుమార్ నివాసంలో మర్పడగ గ్రామానికి చెందిన ఆకారం శ్రీను కి నియామక పత్రం అందజేశారు. నూతనంగా ఎన్నికైన శ్రీను మాట్లాడుతూ నా పై నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సంతోషంగా స్వీకరికరిస్తున్నానని ఇట్టి నియామకానికి సహకరించిన రాష్ట్ర సెల్ అధ్యక్షులు నాగరి గారి ప్రీతం గారికి, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వివేక్ వెంకట స్వామి గారికి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి, సీనియర్ నాయకులు మైనం పల్లి హనుమంత్ రావు గారికి ధన్యవాదాలు



తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం గారికి, జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్ గారికి, ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రవణ్ గారికి, షోషల్ మీడియా మండల్ కో ఆర్డినేటర్ నాగరాజు గారికి ఉపసర్పంచ్ నర్సింగారావు గారికి తిమ్మారెడ్డి పల్లి గ్రామ అధ్యక్షులు బ్రహ్మం గారికి జిల్లా కార్యదర్శి భాను చందు గారికి, కిషన్, సంజీవ్ లు పాల్గొన్నారు.

# అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభల కరపత్రం ఆవిష్కరణ చేశారు

**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభల సందర్భంగా స్థానిక ఐద్వ కార్యాలయంలో కరపత్ర ఆవిష్కరణ బుధవారం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జనగామ జిల్లా ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు ఇర్రి అహల్య ఎండి షబానా పాల్గొని మాట్లాడారు పాల్గొని మాట్లాడారు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలు హైదరాబాదు నగరంలో 2026 జనవరి 25 నుండి 28వ తేదీలలో జరగనున్నాయి ఈ మహాసభకు దేశ నలుమూలల నుండి 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు ఈ మహాసభలలో ప్రధానంగా మహిళలు ఎదుర్కొనే సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ మహిళా ఉద్యమాలకు దిశా నిర్దేశం రూపకల్పన చేస్తారు అన్నారు అయిద్వా పోరాటాల ఫలితంగా మహిళల సమాన హక్కులు బాల్య వివాహాల నిషేధం వేధింపులనిషేధ చట్టం ఐపిసి 498 ఏ సెక్షన్ గృహహింస నిరోధక చట్టం పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం కేంద్ర రాష్ట్ర మహిళా కమీషన్లు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు తదితరాల కోసం జాతీయస్థాయిలో మహత్తరమైన పోరాటాలు చేసి హక్కులు సాధించిందన్నారు. చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్ కోసం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు కేంద్ర ప్రభుత్వం బిజెపి



మహిళల ఓట్ల కోసం చట్టం చేసినప్పటికీ వెంటనే అమల్లోకి తేకుండా నియోజకవర్గాల పునర్విభజన పేరుతో మహిళలని మభ్యపెడుతూ కాలయాపన చేస్తుందన్నారు దీనిని బట్టే బిజెపి ప్రభుత్వానికి మహిళల చట్టాలను అమలు చేయకుండా చిత్తశుద్ధి లేదన్నారు బిజెపి పాలనలోసమాజంలో స్త్రీలు బాలికలపై హింస అత్యాచారాలు పెరిగాయన్నారు అవి ఆగాలంటే కఠినమైన చట్టాల తో పాటు సమాజంలో వేళ్లోనుకున్న స్త్రీల పట్ల ఉన్న స్త్రీపురుష ఆసమాన భావజాలంలో సామాజిక వ్యవస్థలో మార్పు తీసుకురావాలని అన్నారు చారిత్రాత్మకమైన హైదరాబాదులో జరుగు 14వ జాతీయ మహాసభల జయప్రదం కోసం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లాలో ఇంటింటాప్రచారం చేయాల నీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐద్వ జిల్లా కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి చింతల శ్రీలత బండ రమాదేవి మున్సిపట్ల జయ కొమ్మ గళ్ళ మణి ఎర్ర అనిత బూడిది అంజమ్మ కొండ వరలక్ష్మి సంపత్ విజయ శ్రీపతి మమత బిట్ల లక్ష్మి రేణుక లక్ష్మి నిజపాక మంజుల మచ్చ యాదలక్ష్మి సిహెచ్ ప్రభావతి పావని తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రిలీజ్ చేయాలని జనగామ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపి అనంతరం భిక్షాటన చేపట్టిన జనగామ జిల్లా కమిటీ

**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడ బోయిన మమత పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి కమిటీలతో కాలయాపన కాకుండా తక్షణమే ఫీజులు విడుదల చేయాలి ఫీజులపై కమిటీ అంటే ప్రభుత్వం తమ బాధ్యతనుండి తప్పుకోవడమే స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేసి శాశ్వత పరిష్కారం చేయాలి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రిలీజ్ చేయాలని జిల్లా అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపి అనంతరం భిక్షాటన చేపట్టిన జనగామ జిల్లా కమిటీ **ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడ బోయిన మమత** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పట్టించుకోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మమత బుధవారం జిల్లా చౌరస్తాలో పుస్తకాలతో నిరసన తెలిపిన అనంతరం భిక్షరత్న కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడబోయిన మమత హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దనెక్కారు అన్నారు గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుహన్నులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి ,1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల



జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొదల లవ కుమార్ దాసగాని సుమ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల రమేష్ యాకన్నా జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మిశెట్టి ఆర్య జిల్లా కమిటీ సభ్యులు స్నేహ మానస రమేష్ ప్రవళిక అనిల్ మనిత్ రాజ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## నల్లా నర్సింహులు పోరాటం

జనగామ జిల్లా వీరత్వానికి ప్రతీక

నల్ల రాహుల్ (వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ (విఎస్ఎఫ్)



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నర్సింహులు వర్ధంతి సందర్భంగా వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది, నల్ల రాహుల్ పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్ల నర్సింహులు తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన గొప్ప యోదుడని, విస్నూరు రామచంద్ర రెడ్డి అరాచకాలపై పోరాడి, రజాకార్లను తరిమికొట్టి పేద ప్రజల భూమికోసం వీరోచిత పోరాటం చేసిన ధీరుడు నల్ల నర్సింహులు అని, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ వంటి వారికి మద్దతుగా పోరాడి కమ్యూనిస్ట్ యోధుడు నల్ల నర్సింహులు అని తెలిపారు. వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ విఎస్ఎఫ్ ఆవిర్భావం కూడా నల్ల నర్సింహులు జయంతి రోజునే చేసిందని తెలిపారు ఈ కార్యక్రమంలో విఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇమ్రాన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

## కార్తీక పౌర్ణమి సందర్బంగా జనగామ లో జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ మహా అన్నదాన కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ ఛైర్మెన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ దంపతులు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లోని14 వ వార్డ్ లోని ఆంజనేయ స్వామి దేవాలయం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారికి పంచాభిషేకాలు, వడమాలలు, తమలపాకులతో అర్చనలు, అన్నప్రసాదాలు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మెన్ దూసరి ధనలక్ష్మి మాట్లాడుతు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ రోజు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అలాగే మహా అన్నదాన కార్యక్రమం చేపట్టమని, పండగంటే అందరు ఒక చోట చేరి వేడుకలు జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని, వార్డ్ అభివృద్ధి కు అలాగే ప్రజల ఇబ్బందులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సేవ చేయడమే తమ ఉద్దేశం అని అన్నారు, అలాగే తమ జీవన్ హెూప్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యం సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, రాబోయే రోజుల లో కూడా వార్డు ప్రజలకోసం సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు

## జనగామ పట్టణంలో ఘనంగా గురునానక్ జయంతివేడుకలు




**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ పట్టణంలో అంబేద్కర్ నగర్ లో గురుద్వార్ లో సిక్కు సోదరులు ఘనంగా గురునానక్ జయంతి వేడుకలు జరుపుకున్న సిక్కు సోదరులు

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ లో ధర్నా



**సామాన్యుడి అస్త్రం జనగామ :** మొన్న కురిసిన అకాల వర్షాలతో గానుగపహాడ్ చీటకోడూరు బ్రిడ్జి కొట్టుకోపోవడం తో ప్రజలకు ఇబ్బందులు ఎదురువుతున్నాయని త్వరగా నిర్మాణం చెలట్టాలని గ్రామ యువకులు జరిపిన నిరసన కార్యక్రమం అనంతరం పోలీసులు నిరసనకారులను అరెస్ట్ చేసి జుడిషియల్ రిమాండ్ చేసి జనగామ సబ్ జైలుకు తరలించారు, విషయం తెలిసి ఇవ్వాళ జైలు చేరుకొని నిరసనకారులను పరామర్శించారు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,అయితే అక్రమ కేసులతో రిమాండ్ లో ఉన్న నిరసన కారులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చీటకోడూరు, గానుగపహాడ్, మరిగడి గ్రామస్థులతో కలిసి సబ్ జైలు ఆవరణలో రాస్తా రోకో ధర్నా చేపట్టారు ఎమ్మెల్యే అనంతరం జనగామ ఏసీపీ పండారి చేతన్ నితిన్ సముదాయించడం తో నిరసన కార్యక్రమం ను విరమించారు

# ప్రజా సమస్యలపై పోరాడుతున్న యువకులపై కేసులు పెట్టి జైలుకు పంపడం కాంగ్రెస్ ప్రభుత్వ దివాలాకూరతనానికి నిదర్శనం



**సామాన్యుడి అస్త్రం జనగామ :** సిపిఎం జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ జనగామ నియోజకవర్గంలోని రహదారులు బ్రిడ్జిలు వర్షాలకు కొట్టుకుపోయి ప్రజలు నరకయాతన పడతా ఉంటే ఆ సమస్యలు పరిష్కరించాలని ప్రజాస్వామ్యహితంగా పోరాడుతున్న జనగామ మండలానికి చెందిన యువకులు యువజన సంఘాల నాయకులు యాసారపు కర్ణాకర్ బాల్నే ఉమాపతి మరికొందరిపై కుట్ర కేసులు పెట్టి రిమాండ్ ఖైదులుగా జైలుకు పంపడం కాంగ్రెసు ప్రభుత్వ దివాలా కోరు రాజకీయాలకు నిదర్శనం అని సిపిఎం జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ అన్నారు ఈరోజు సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల నాయకులు పోత్కనూరి ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని గానుగుపాడు వద్ద గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల క్రితం బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేయకపోవడం ప్రజలకు శరఘాతంగా మారిందని వివరించారు.అప్పుడు ఎమ్మెల్సీగా నేడు ఎమ్మెల్యేగా ఉన్న పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురాకపోవడం ఫలితంగా జనగామ నుంచి కరీంనగర్ వరకు వందలాది గ్రామాల ప్రజలు తీవ్రమైన రవాణా అసౌకర్యానికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలుగా చేపడుతున్న ప్రజాపాలనలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకపోవడం అలాగే చీటకోడూర్ బ్రిడ్జి పనులు ప్రారంభించకపోవడం తీవ్రమైన అలసత్వానికి నిదర్శనమే కాదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భువనగిరి పార్లమెంట్ సభ్యునిగా ఉన్న చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈయాలసత్వంపై బాధ్యత వహించాలన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల్ని ప్రతిపక్షాలు యువజన సంఘాలు ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పాలి సమస్యలు పరిష్కరించాలి ఇది ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రధానమైన అంశం.కానీ సమస్యల్ని పరిష్కరించకపోగా కాంగ్రెస్ పాలకులు పోరాడుతున్న యువకులను కక్ష సాధింపులకు దిగి కేసులు పెట్టి రిమాండ్ కు పంపడం ఇది ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని అన్నారు. జనగామ పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శించి ప్రభుత్వ పాలకుల మెప్పుకోసం అక్రమ కేసులు పెట్టడం సరి అయింది కాదన్నారు.ఈసమస్య పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని అక్రమంగా పెట్టిన కేసులు తొలగించాలని వెంటనే వారిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేకుంటే సిపిఎం పార్టీ రేపటినుండి ప్రజల్ని సమీకరించి దశల వారి పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రమావత్మీర్య నాయక్ గురజాల లక్ష్మి నరసింహ రెడ్డి బైరగోని మల్లేశం మండల కమిటీ సభ్యులు తాండ్ర ఆనందం బెజ్జరబోయిన మల్లేష్ ఏల శ్రీనివాసరెడ్డి గుండెల్లి రాజు సాంబరాజు దుర్గాప్రసాద్ బండి రాజుల శ్రీరాములు కొడిమాల ప్రభాకర్ కూరాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# రాబోయే ఎస్సెస్సీ పరీక్షల ఏర్పాట్లు జోరుగా







**౨ అల్లూరి జిల్లాలో పరీక్షా కేంద్రాల పరిశీలనలో అధికారులు**

**– డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్ సెక్రటరీ, కంబిడీ ,సువర్ణ రాజు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం లో రాబోయే ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో, అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ విభాగం అన్ని ఏర్పాట్లను వేగవంతం చేసింది. ప్రతి విద్యార్థి సౌకర్యం, పరీక్షా కేంద్రాల భద్రత, మరియు పరీక్షా నిర్వహణలో పారదర్శకతను లక్ష్యంగా పెట్టుకుని అధికారులు సమగ్ర చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో అసిస్టెంట్ కమిషనర్ శశికుమార్ , డిసిఇబి సెక్రటరీ సువర్ణరాజు , మరియు విభాగ సిబ్బంది శ్రీ వినీల్ మురళి గారు సంయుక్తంగా జిల్లాలోని అన్ని మండలాలలో పరీక్షా కేంద్రాల స్థితిగతులను పరిశీలించారు.

**పరీక్షా కేంద్రాల్లో సదుపాయాల తనిఖీ**

అధికారులు పాడేరు, హుకుంపేట, జి.మాడుగుల, చింతపల్లి, ముంచింగిపుట్టు, గెదెల్ల మరియు కొంతిలి వంటి మండలాల్లో పాఠశాలలను సందర్శించి వసతి, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సదుపాయం, టాయిలెట్లు, సీసీ కెమెరాలు, మరియు భద్రతా సిబ్బంది అందుబాటు వంటి అంశాలను పూర్తిగా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయగల విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

**విద్యార్థుల భద్రత ప్రధాన లక్ష్యం**

పరీక్షా కాలంలో ఎటువంటి అవాంఛిత ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పోలీసు విభాగంతో సమన్వయం చేయాలని, ప్రతి కేంద్రంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. అసిస్టెంట్ కమిషనర్ శశికుమార్ మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి భద్రత, ప్రశాంత వాతావరణం, మరియు పరీక్షల నిష్పాక్షికత పట్ల మేము అత్యంత కట్టుబడి ఉన్నాం. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన ప్రతి సదుపాయం అందుబాటులో ఉందని నిర్ధారించుకుంటున్నాం," అని తెలిపారు.

**సిబ్బందికి స్పష్టమైన సూచనలు**

**డిసిఇబి డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్ సెక్రటరీ కంబిడీ,సువర్ణరాజు మాట్లాడుతూ**

"ప్రతి మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలి. పరీక్షా పత్రాల భద్రత, సమయపాలన, మరియు విద్యార్థుల హాజరుపై పూర్తి దృష్టి పెట్టాలి. జిల్లా స్థాయిలో పర్యవేక్షణ బృందాలు ఎప్పటికప్పుడు పర్యటిస్తాయి," అని అన్నారు. సిబ్బంది వినీల్ మురళి కూడా పరీక్షా కేంద్రాల లోపాలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

**పరీక్షా కేంద్రాల సంఖ్య పెరగనున్న సూచన**

జిల్లాలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో ఈ ఏడాది పరీక్షా కేంద్రాల సంఖ్యను కూడా పెంచే అవకాశం ఉందని విద్యా శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో ప్రతి మండలంలో రెండు నుండి మూడు కొత్త కేంద్రాలు ఏర్పాటయ్యే అవకాశముంది.

**మొత్తం జిల్లా సన్నద్ధం**

పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు నవంబర్ చివరి వారానికి పూర్తి చేసేలా సూచనలు జారీ అయ్యాయి. పాఠశాలలు, సచివాలయాలు, మరియు స్థానిక సంస్థలు కలిసి పరీక్షల విజయవంతమైన నిర్వహణకు సహకరించనున్నాయి.అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ ఈసారి కూడా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని సంకల్పించింది. "విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నలో ఎటువంటి రాజీ లేదు. ప్రతి పరీక్షా కేంద్రం ఉత్తమ వాతావరణంలో ఉండేలా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి," ౨ ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా డిప్యూటీ డీఈవో, ఎస్,చెల్లయ్య,అసిస్టెంట్ కమిషనర్ శశికుమార్ , జిల్లా విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభు కు గౌరవ డాక్టరేట్ రావడం అభినందనీయం.

**నిత్య జనగణమన రూపకర్త పింగళి ప్రశాంత్ రెడ్డి.**

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట:** ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని హొసూర్ నగరంలో ఏసియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు జమ్మికుంట మండలం అంబాల ప్రభాకర్ (ప్రభు) కు సామాజిక సేవా రంగంలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం అభినందనీయం ఈ సందర్భంగా వారిని శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిత్య జనగణమన రూపకర్త, ఖాజిపేట అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పింగళి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈయన సొంత లాభం కొంత మానుకొని, పొరుగు వారికి సహాయ పడవోయ్ అన్న విధానంగా ఎప్పుడూ నవ్వుతూ తనకు ఏ కష్టం వచ్చిన ఇబ్బందులు కనిపించకుండా ఉంటూ ఎప్పుడైన, ఎవరికైనా అవసరం, ఆపద వచ్చిందంటే తానున్నానంటూ ఉడతా భక్తిగా ఏదో రకమైన సహాయం చేస్తూ పోతూనే ఉంటాడు, సమాజంలో ప్రతి సమస్య తన దృష్టికి వస్తె తన వంతు ప్రయత్నం చేస్తూ, నాకు తెలిసి దశాబ్దా కాలంగా నిస్వార్థంగా సమాజ సేవ చేస్తూన్న ఆయన్ని గమనించాలని, హీ ఇస్ కైండ్ హార్టెడ్ పర్సన్. ఇస్ బ్రాడ్ మైండెడ్, ఐ పౌండ్ ఆఫ్ యు అంటూ అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు



యం. డి నసీరుద్దీన్, అన్వర్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా గడుతూరు గ్రామంలో ఉసిరి, మర్రి చెట్లకు ప్రత్యేక పూజలు

**గ్రామ ఐక్యతకు చిహ్నంగా ఘనంగా నిర్వహించిన కార్యక్రమం – ఉసిరి, మర్రి చెట్ల వద్ద గ్రామస్తుల సమూహ పూజలు భక్తి స్ఫూర్తిగా ఉత్సవం**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా జి. మాడుగుల మండలం గడుతురు గ్రామంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఉసిరి చెట్టు, మర్రి చెట్టులకు సంప్రదాయ పద్ధతుల్లో పూజలు చేసి పూలతో, నైవేద్యాలతో అలంకరించారు.ప్రతీ ఏడాది కార్తీక పౌర్ణమి రోజున గ్రామస్తులంతా ఒకచోట చేరి సామూహికంగా పూజలు చేయడం, వంట చేయడం, ప్రసాదం,పంచుకోవడం అనే సంప్రదాయం ఈ గ్రామంలో కొనసాగుతోంది. పూజా కార్యక్రమం అనంతరం మహిళలు, పురుషులు, పిల్లలు, పెద్దలు అందరూ ఒకే చోట కలిసి ప్రసాదం,చేసుకుంటూ కార్తీక పౌర్ణమి ఉత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు.గ్రామ పెద్దలు నొర్మనీ, లక్ష్మీ నాయుడు, కుమ్మరి ఈశ్వరరావు, సూర్యనారాయణ, కుమ్మరి గణపతి, నారాయణ దొర, వి ఆర్, ఏ, సత్తిబాబు, మత్యకొండ పడాల్, సన్యాసి దొర, వరహాల పడాల్,తదితరులు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. గ్రామ యువత, మహిళలు కూడా చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ఐక్యతను, పచ్చదనాన్ని, సంప్రదాయ విలువలను ప్రతిబింబించే ఈ కార్తీక పౌర్ణమి వేడుక గడుతూరులో సాంప్రదాయ స్ఫూర్తిని మళ్లీ గుర్తుచేసిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి...**

**వర్షాల కారణంగా రైతులు కన్నీళ్ల పర్యంతమవుతున్నారు. ౨ ప్రభుత్వం రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలి .**

**మార్కెట్ యార్డులలో రోడ్ల వెంట తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు జరిపేలా చర్యలు చేపట్టాలి .**

**హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి .**



**సామాన్యుడి అస్త్రం కరీంనగర్:** అకాల వర్షాల కారణంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని రైతులందరూ కన్నీళ్ళ పర్యంతం అవుతున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాలి మోటార్లలో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతు నాడే తప్ప ఇంతవరకు రైతులకు ఎలాంటి సాయం అందించకపోవడం దుర్మార్గం అని అన్నాడు. అకాల వర్షాలతో అన్నదాతలు ఆగం అవుతుంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం మంత్రులు పదవుల కోసం పాకులాడుతున్నారని అన్నారు .హుజూరాబాద్ తో పాటు అనేక జిల్లాల్లో లక్షలాది ఎకరాలను వరి పత్తి పంటచేలు నష్టం జరిగిన అధికారులు ఇప్పటివరకు ఈ రైతుకు సాయం చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం అని కౌశిక్ రెడ్డి అన్నారు.రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందని అన్నదాతలను ఆదుకోవడానికి ప్రభుత్వానికి మనసు రావడంలేదని మండిపడ్డారు .తక్షణసాయంగా వరికి ఎకరానికి25000 రూపాయలు ప్రభుత్వం ప్రకటించి నష్టపోయిన రైతులందరికీ ఆదుకోవాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు . తడిసిన ధాన్యాలను మార్కెట్ యార్డులలో ఉన్న ధాన్యాలను, రోడ్ల వెంట ఆరబోసుకున్న ధాన్యాలను ఎలాంటి కండిషన్లు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం .జిల్లా కలెక్టర్ జిల్లాలో ఉన్న పరిస్థితులపై అకాల వర్షాలతో తడుస్తున్న ధాన్యం రాశులను జరిగిన పంట నష్టాన్ని సంబంధిత శాఖ అధికారులతో సర్వే జరిపించి రైతులకు న్యాయం చేయాలని తక్షణ సహాయ చర్యలు వెంటనే అందించాలని హుజరాబాద్ ఎమ్మెల్యేగా కోరుతున్నాను .తడిసిన ధాన్యాలను రైతులను ఇబ్బందుల పాలు చేయకుండా ఎలాంటి నిబంధనలు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం అధికారులపై ఉందని అన్నారు..

## డా. చంటి ముదిరాజ్,కి సేవా రత్న అవార్డు 2025"

**ఢిల్లీలో సేవ అవార్డు అందుకున్న ఆర్టిఐ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజ్**

**ప్రజా హక్కుల పరిరక్షణ నిరంతర పోరాట గుర్తింపు**




**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** తెలంగాణ రాష్ట్రానికి చెందిన సమాచార హక్కు చట్టం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. చంటి ముదిరాజ్ కి ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మక "సేవా రత్న అవార్డు 2025" ప్రదానం చేయడం జరిగింది. సామాజిక సేవా రంగంలో విశేష కృషి, ప్రజా హక్కుల పరిరక్షణలో నిరంతర పోరాటం, మరియు సేవా భావంతో ముందుకు సాగుతూ సమాజానికి ప్రేరణగా నిలిచినందుకు ఈ అవార్డు అందజేయబడింది. ఈ అవార్డు లభించడం యావత్ తెలంగాణ ఫ్యామిలీకి ఆనందనీయం అని సహచర సభ్యులు తెలిపారు. డా. చంటి ముదిరాజ్ సేవా తపనకు, ప్రజా సంక్షేమం పట్ల ఆయన కృషికి అన్ని వర్గాల ప్రజలు, సేవా సంస్థలు, ప్రజాప్రతినిధులు, మరియు అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు."సేవా రత్న అవార్డు 2025" అందుకోవడం ద్వారా తెలంగాణకు గౌరవం తీసుకువచ్చిన డా. చంటి ముదిరాజ్ కు సమాచార హక్కు సాధన కమిటీ ఫ్యామిలీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు

